తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 74
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 27-09-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## కెనడా వివాదంలో భారత్ కు శ్రీలంక మద్దతు



**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 26**

భారత్, కెనడాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల అంశంపై శ్రీలంక భారత్‌కు మద్దతుగా మాట్లాడింది. కెనడా ఉగ్రవాదులకు సురక్షితమైన ప్రదేశంగా , స్వర్గధామంగా మారిందని శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రే పేర్కొన్నారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత్‌పై చేస్తున్న ఆరోపణలు దౌర్జన్యపూరితమైనవని, ఆధారాలు లేనివని ఆయన తెలిపారు. జస్టిన్ ట్రూడో అబద్ధాలు చెప్తున్నారని సబ్రే వెల్లడించారు. గతంలో శ్రీలంకలో మారణహోమం జరిగిందని కెనడా తప్పుడు ఆరోపణలు చేసిందని, అలాగే ఇప్పుడు కూడా చేస్తోందని అన్నారు. ట్రూడో మాటలు తననేమీ ఆశ్చర్యపరచలేదని సబ్రే అన్నారు.కొందరు మిగతా 2 లో



2 లో

# టీ బీజేపీలో ఏం జరుగుతోంది



తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిపోతుంటే... రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ మాత్రం అంతకంతకూ పడిపోతోంది. రాష్ట్ర బీజేపీ నేతల్లోనూ సఖ్యత కొరవడిందని సమాచారం. బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని కీలక నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మరికొందరు కూడా హస్తంతో చెయ్యి కలిపేందుకు సిద్ధంగా ఉన్నారు. అంటే... తెలంగాణ బీజేపీ నేతలు కూడా ఆ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరబోతున్నారా..? అంటే... జరుగుతున్న పరిణామాలు చూస్తే.. అవుననే అనిపిస్తోంది. ఈటల రాజేందేందర్‌కు జాతీయ నాయకత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నప్పటి నుంచి బీజేపీలోని ఓ వర్గం రగిలిపోతోంది. ఈటల చెప్పడం వల్లే బండి సంజయ్‌ను కూడా రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారన్నది వారి ఆరోపణ. ఈటలకు ప్రాధాన్యం ఇవ్వడమే కాదు... రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులుగా ఉన్న తమకు తగిన గుర్తింపు ఇవ్వకుండా అవమానిస్తున్నారని అభిప్రాయ పడుతున్నారు. అంతేకాదు.. లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేయకపోవడం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టకపోవడం కూడా బీఆర్ఎస్‌కు ప్లస్‌గా మారుతుందని వారి అభిప్రాయం. ఇటీవల రెండు, మూడు సార్లు సమావేశమైన నేతలు.. ఆదివారం నగర శివార్లలోని ఓ ఫామ్‌హౌస్‌లో మీటింగ్ పెట్టుకున్నారని సమాచారం.

## లిక్కర్ స్కాంలో కవితకు ఊరట



**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26**

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న కవితకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. కవిత దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో జరిగింది. ఈ సందర్భంగా తదుపరి విచారణను నవంబర్ 20వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకూ ఈడీ సమన్లు కూడా జారీ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈడీ విచారణ ఎదుర్కొనే అంశంలో కవితకు ఊరట లభించినట్లయింది. గత విచారణ మిగతా 2 లో



## గవర్నర్ పై కవిత మండిపాటు

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 26**

ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణను నామినేట్ చేయాలంటూ కేసీఆర్ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించిన విషయం తెలిసిందే. దీనిపై బీఆర్ఎస్ ఫైర్ అవుతోంది. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదంటూ కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిన జాబితాను గవర్నర్ ఆమోదించడం సంప్రదాయం.. కానీ అనేక కారణాలను చెప్పి పేర్లను తిరస్కరించారన్నారు. రాష్ట్రాల్లో భారత రాజ్యాంగం నడుస్తోందా.. బీజేపీ రాజ్యాంగం నడుస్తోందా.. గవర్నర్ల వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారంటూ కవిత వ్యాఖ్యానించారు. గవర్నర్లు ఇలా వ్యవహరించడం దురదృష్టకరమని.. రాజ్యాంగ వ్యవస్థలకు పరిధులు, పరిమితులు ఉంటాయంటూ గుర్తుచేశారు.

తాజాగా.. నామినేటెడ్ కోటా కింద సిఫార్సు చేసిన పేర్లను గవర్నర్ తిప్పిపంపడాన్ని ఎమ్మెల్సీ కే కవిత తప్పుబట్టారు. బీఆర్ఎస్ బీసీలకు పెద్దపీట వేస్తుంటే.. బీజేపీ వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని కవిత ఆరోపించారు. శాసన మండలి ఆవరణలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో కవిత పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఉనికి చాటుకోలేని వర్గాలకు మండలిలో అవకాశం కల్పించాలన్నది సీఎం కేసీఆర్ సంకల్పమంటూ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మిగతా 2 లో





## అన్నింటికీ ఆధార్ సరికాదు రేటింగ్ ఏజెన్సీ మూడీస్

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26**

దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ సేవలను పొందేందుకు ఆధార్‌ను కీలకం చేశారని ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొంది. అయితే ఇంతటి ప్రధాన వ్యవస్థ విశ్వసనీయంగా లేకుంటే దేశ ప్రజలకు నష్టమేనని చెప్తున్నది. అన్ని రకాల సర్కారీ సంక్షేమ పథకాల ప్రయోజనాలనూ దీనితోనే ముడి పెట్టారని గుర్తుచేసింది. అయితే ఇంతటి ప్రధాన వ్యవస్థ విశ్వసనీయంగా లేకుంటే దేశ ప్రజలకు నష్టమేనని చెప్తున్నది. రేషన్ కార్డుకు.. బ్యాంక్ ఖాతాలకు.. ఆస్తుల రిజిస్ట్రేషన్లకు.. ఆర్థిక కార్యకలాపాలకు.. గ్యాస్ సబ్సిడీలకు.. ఓటేసేందుకు.. మొబైల్ సిమ్‌కు.. చివరకు జనన, మరణాలకు.. ఇలా అన్నింటికి 'ఆధార్' ఒక్కటే ఆధారం. దేన్ని ధ్రువీకరించాలన్నా ఇది తప్పనిసరి. అయితే దేశంలో ఇంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఆధార్‌ను.. ప్రస్తుత విధానాన్ని దండగగా పేర్కొన్నది ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మిగతా 3 లో

## కాలు పెట్టే నైతిక హక్కు మోడీకి లేదు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 26**

ఎన్డీయే ప్రభుత్వం ఎన్డీయేలోనే తెలంగాణ రాష్ట్రంపై విషం నింపుకునీ ఉన్నది అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ పర్యటనకు ప్రధాని మోడీ వస్తున్నారు కాబట్టి కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాము.. తెలంగాణపై నరేంద్ర మోడీ ఎందుకు విషం చిమ్ముతున్నారు?.. తెలంగాణ పుట్టుకను పదే పదే ఎందుకు అవమానిస్తున్నారు?.. అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత కాలం అన్నారు.. విషం చిమ్మారు.. మోడీ మిగతా 2 లో



## ఆసియా కప్ లో మరో స్వర్ణం

**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 26**

చైనాలోని హాంగ్ ఝౌ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్ కు మరో స్వర్ణం లభించింది. ఈక్వెస్ట్రియన్ (అశ్విక క్రీడ) ఈవెంట్లో డ్రెస్సేజ్ విభాగంలో భారత్ అద్భుత విజయం సాధించింది. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ ఆసియా కప్ లో ఈక్వెస్ట్రియన్ స్వర్ణం గెలవడం విశేషం. ఈక్వెస్ట్రియన్ నైపుణ్యంతో భారత్ ఖాతాలో పసిడి పతకం చేర్చారు. 41 ఏళ్ల తర్వాత గుర్రపు పందేల్లో తొలి పతకం అందుకుంది. డ్రెసేజ్ విభాగంలో ఏకంగా స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఆతిథ్య చైనాను వెనక్కి నెట్టింది. ఆసియా క్రీడల్లో ఈక్వస్ట్రియన్‌లో భారత్‌కు ఇది నాలుగో బంగారు పతకం.

## నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకం



**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 26**

నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల (చాకలి) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని.. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భంగా వారి త్యాగాలను పోరాట స్ఫూర్తిని సిఎం కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని సిఎం కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి వున్నదని సిఎం కేసీఆర్ తెలిపారు. చిట్యాల ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం అన్నారు. దేశంలో మరెక్కడాలేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని సిఎం తెలిపారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తున్నదని, బీసీ, ఎంబీసీ మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతూనే వుంటుందని సిఎం స్పష్టం చేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కెనడా వివాదంలో

తీవ్రవాదులు కెనడాలో సురక్షిత స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారని సబ్రే అన్నారు. కెనడా ప్రధాని ఎలాంటి రుజువులు చూపించకుండా ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేయడం, శ్రీలంక గురించి ఆధారాలు లేకుండా అబద్ధాలు మాట్లాడినట్లుగానే ఉందని తెలిపారు. తమ దేశంలో ఎలాంటి మారణహోమం జరగలేదని అందరికీ తెలుసు అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో వెల్లడించారు. ఇటీవల కెనడా పార్లమెంటులో రెండో ప్రపంచ యుద్ధంలో నాజీల కోసం పనిచేసిన సైనికుడిని గౌరవించడంపై శ్రీలంక మంత్రి సబ్రే స్పందించారు. నాజీల తరఫున పోరాడిన వ్యక్తికి ట్రూడో ఘన స్వాగతం పలికాడని విమర్శలు చేశారు. ట్రూడో గతంలో కూడా ఇలాగే ప్రవర్తించాడని, ఏదీ సరిగ్గా తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తారని సబ్రే దుయ్యబట్టారు. కాబట్టి భారత్‌పై చేసే ఆరోపణలు కూడా అలాగే ఉన్నాయని అన్నారు. కెనడా విషయంలో భారతదేశం ప్రవర్తిస్తున్న దృఢమైన వైఖరిని శ్రీలంక సమర్థిస్తోందని భారత్‌లోని శ్రీలంక హైకమిషనర్ మిలిందా మొరగోడా వెల్లడించారు. భారత్‌కు ఈ విషయంలో శ్రీలంక మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఉగ్రవాదం కారణంగా శ్రీలంక ప్రజలు చాలా నష్టపోయారని, తమ దేశం ఉగ్రవాదాన్ని సహించలేదని పేర్కొన్నారు. గత ఎన్నో ఏళ్లుగా శ్రీలంకలో మేము వివిధ రకాల ఉగ్రవాదాన్ని ఎదుర్కొన్నామని, చాలా మంది స్నేహితులను, సహచరులను కోల్పోయానని వెల్లడించారు. ఈ ఏడాది జూన్‌లో కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ సానుభూతి పరుడు, ఖలిస్థాన్ టైగర్స్ ఫోర్స్ నేత హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కెనడా, భారత్‌ల మధ్య దౌత్య పరమైన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. నిజ్జర్ హత్య వెనుక భారతీయ ఏజెంట్ల పాత్ర ఉండొచ్చని తమకు విశ్వసనీయమైన ఆరోపణలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడ్ ఆరోపించారు. దీనిపై భారత్ మండిపడింది. ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఖలిస్థాన్ వేర్పాటు వాదులు కెనడా నుంచి తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని భారత్ ఆరోపణలు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాలు రాయబారులను బహిష్కరించాయి. కెనడా పౌరులకు వీసాల జారీని కూడా భారత ప్రభుత్వం నిలిపేసింది. కెనడా ఇప్పటికీ ప్రభుత్వం తన వాదన నుంచి వెనక్కి తగ్గడం లేదు. ఇదిలా ఉండగా ఇటీవల కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్ దల్లా గ్యాంగ్‌లో మరోకరి హత్య జరిగింది. సుఖ్‌దోల్ సింగ్ అనే గ్యాంగ్‌స్టర్‌ను కెనడాలో ప్రత్యర్థి గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు హత్య చేసినట్లు తెలుస్తోంది.

## గవర్నర్ పై కవిత మండిపాటు

ఉన్నవాళ్లు మాత్రం కేసీఆర్ ఆశయాలతో విభేదించడం బాధాకరమన్నారు. మండలికి సిఫార్సు చేసిన ఇద్దరు బీసీ అభ్యర్థుల పేర్లను గవర్నర్ తిరస్కరించడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమంటూ వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు విషయంలో కూడా బీజేపీ తన బీసీ వ్యతిరేక భావజాలాన్ని బయట పెట్టుకుందంటూ ఫైర్ అయ్యారు. చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవితతోపాటు మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, ఎంపి వెంకటేష్ నేత పాల్గొన్నారు గవర్నర్‌కు రాజకీయాలు ఆపాదించడం సరికాదని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే చెడ్డవారు అవుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏ ఫైలు పంపించినా దానిపై ముద్ర వేస్తే గవర్నర్‌ను మంచివారు అంటారని, లేకుంటే తప్పులు పడతారన్నారు. గవర్నర్ తన విచక్షణాధికారాలు వినియోగించి తప్పును తప్పు అని చెబితే రాజకీయాలు అంటగడుతున్నారన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు గవర్నర్ ఓ రబ్బర్ స్టాంప్‌లా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో గవర్నర్ తమిళసై వైఖరిపై గూడెం మహిపాల్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్ తమిళ సై ఆలోచనలు, ఆమె విధానాలు బీజేపీ కార్యకర్త చేస్తున్నట్లే ఉందన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా చూడాల్సిన గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక దిశగా పనిచేయటం మంచిది కాదని మండిపడ్డారు. మొన్న ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కూడా గవర్నర్ ఇష్టారాజ్యంగా ప్రవర్తించారని, దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను తిరస్కరించటం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రకటించుకుంటే ఆ ఫైల్ పెండింగ్ లో పెట్టి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తించటం హేయమైన చర్య అని ఆయన అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, ప్రజా సేవ చేస్తున్న గిరిజన నేత కుర్ర సత్యనారాయణ, బీసీ నేత దాసోజు శ్రవణ్ లను అవమాన పరచటం ఘోరమన్నారు. బీజేపీ పార్టీకి అంటకాగుతూ కార్యకర్తగా పనిచేస్తున్న గవర్నర్ తమిళసై తన పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యే గా పోటీ చేయండని ఆయన అన్నారు. ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలలో ఏమైనా లోపాలుంటే చెప్పండి.. వాటిని సవరించి పంపిస్తామని, కానీ.. రాష్ట్ర ప్రభుత్వంపై తమిళసై వ్యతిరేకధోరణి మానుకోవాలన్నారు గూడెం మహిపాల్ రెడ్డి. రాష్ట్ర అభివృద్ధిని చూడలేక బీజేపీ అండతో రహస్య అజెండాతో గవర్నర్ తమిళ సై నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర పురోగతికి గవర్నర్ తోడ్పడాలని, భారతదేశంలో తెలంగాణ ఒక మోడల్ రాష్ట్రంగా నిలబడుతుంది. అది చూడలేకనే అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆయన మండిపడ్డారు.
ఎమ్మెల్సీ తిరస్కరణ అంశంపై విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి స్పందించారు. గవర్నర్ తమిళిసై తప్పుడు నిర్ణయం తీసుకుని సెల్ఫ్ గోల్ చేసుకున్నారు.. ఆమె గవర్నర్ అయ్యే సమయానికి తమిళనాడు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్నారు అంటూ ఆయన మండిపడ్డారు. ప్రకటన తరవాత బీజేపీకి రాజీనామా చేశారు.. బీజేపీ నుంచి గవర్నర్‌గా వచ్చి ఎదుటి వారిని పార్టీ పేరుతో తిరస్కరించడం సమంజసం కాదు.. గవర్నర్ తమిళిసై తీరు గురువింద తీరుని తలపిస్తుంది.. గవర్నర్ చెప్పే లెక్క ఆమెకూ వర్తిస్తుంది.. నీతులు చెప్పే గవర్నర్ నైతిక విలువలు పాటిస్తారని ఆశిస్తున్నామని మంత్రి జగదీష్‌రెడ్డి చెప్పారు. ఇక, అంతకు ముందు మంత్రి తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిలబడిన వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ సాహసమే తెలంగాణ సమాజానికి స్ఫూర్తి.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపించిన తెగువ ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిందని ఆయన అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కేసీఆర్ పాలన కొనసాగుతుంది.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాయి.. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యలో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అధిగమించాలని ఆయన సూచించారు. ఐలమ్మ ఆశయాలను నెరవేర్చడమే ఆమెకు మనమంతా ఇచ్చే అసలైన నివాళి అని అన్నారు.

## లిక్కర్ స్కాంలో కవితకు ఊరట

సందర్భంగా ఈడీ ముందు మహిళల హాజరు అంశంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలకు 10 రోజుల సమయం కోరింది ఈడీ. దీంతో కవితకు 10 రోజులపాటూ నోటీసులను వాయిదా వేసింది ఈడీ. ఇప్పుడు మరోసారి నవంబర్ ఇరవయ్యో తేదీ వరకూ వాయిదా వేయడానికి అంగీకరించింది. గతంలో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులు అందుకున్న కవిత.. ఈడీ కార్యాలయంలో విచారణకు హారజయ్యారు. అయితే.. ఈడీ కార్యాలయంలో మహిళల విచారణ సీఆర్పీసీకి విరుద్ధం అంటూ ఆమె మొదటి నుంచి వాదిస్తున్నారు. నళిని చిదంబరం తరహాలో ఇంటివద్దే తనను విచారణ జరపాలని ఆమె కోరుతున్నారు. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థల తీరును తప్పుబడుతూ ఆమె సుప్రీంలో పిటిషన్ వేశారు .ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ సాగుతోంది. అయినప్పటికీ ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. తన పిటిషన్ విచారణలో ఉండగా.. నోటీసులు ఎలా జారీ చేస్తారని ఈడీ తీరును ప్రశ్నించారామె. అంతే కాదు తాను విచారణకు రాలేనని ఈడీకి స్పష్టం చేశారు. కవిత బిజీగా ఉంటే నోటీసుల విషయంలో పది రోజుల సమయం పొడగిస్తామని గత విచారణలో ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ క్రమంలో నేటితో పదిరోజుల గడువు ముగిసింది. ఇవాళ్టి విచారణ సందర్భంగా.. కవిత పిటిషన్‌పై విచారణ కొనసాగుతున్నందున తదుపరి విచారణలోపు ఎలాంటి నోటీసులు జారీ చేయొద్దని సుప్రీం కోర్టు, ఈడీకి స్పష్టం చేసింది. సిఆర్పిసి సెక్షన్ 160 ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఉల్లంఘించిందని కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదించారు. చట్ట ప్రకారం దర్యాప్తు సంస్థలు మహిళను ఇంటి దగ్గరే విచారణ జరపాలని, కానీ వ్యక్తిగతంగా హాజరుకావాలని తనకు సెక్షన్ 50 ప్రకారం నోటీసులు జారీ చేయడం చట్ట విరుద్ధమని కవిత తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాదు వాంగ్మూలం నమోదు చేసేటప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రీకరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టును కోరారు. అయితే పీఎంఎల్ఏ కేసుల్లోకి సెక్షన్ 160 వర్తించదని ఈడీ తరపు న్యాయవాది పేర్కొన్నారు. పి ఎం ఎల్ ఏ సెక్షన్ 50ని ధర్మాసనానికి వివరించారు. చట్ట ప్రకారం ఎవరినైనా విచారణకు పిలిచే అధికారాలు ఈడికి ఉన్నాయని ఈడి తరపు న్యాయవాది ఎస్వీ రాజు తమ వాదన వినిపించారు. నవంబర్ 20వ తేదీ వరకూ కవితను విచారణ చేయడం లేదా అరెస్టు చేయడం వంటి పరిణామాలు ఉండే అవకాశం లేదు.

# టీ బీజేపీలో ఏం జరుగుతోంది

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 26**

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిపోతుంటే... రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ మాత్రం అంతకంతకూ పడిపోతోంది. రాష్ట్ర బీజేపీ నేతల్లోనూ సఖ్యత కొరవడిందని సమాచారం. బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని కీలక నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మరికొందరు కూడా హస్తంతో చెయ్యి కలిపేందుకు సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ నుంచే కాదు.. బీజేపీలోని కీలక నేతలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు పదే పదే ప్రకటిస్తున్నారు. అంటే... తెలంగాణ బీజేపీ నేతలు కూడా ఆ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరబోతున్నానా..? అంటే... జరుగుతున్న పరిణామాలు చూస్తే.. అవుననే అనిపిస్తోంది. ఈటల రాజేందేందర్‌కు జాతీయ నాయకత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నప్పటి నుంచి బీజేపీలోని ఓ వర్గం రగిలిపోతోంది. ఈటల చెప్పడం వల్లే బండి సంజయ్‌ను కూడా రాష్ట్ర అధ్యక్షపదవి నుంచి తప్పించారన్నది వారి ఆరోపణ. ఈటలకు ప్రాధాన్యం ఇవ్వడమే కాదు... రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులుగా ఉన్న తమకు తగిన గుర్తింపు ఇవ్వకుండా అవమానిస్తున్నారని అభిప్రాయ పడుతున్నారు. తమను సంప్రదించకుండా... కొందరిని బీజేపీలో చేర్చుకోవడం కూడా వారి ఆగ్రహానికి ఆజ్యం పోసింది. వారంతా బీజేపీ జాతీయ నాయకత్వంపై గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అంతేకాదు.. లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేయకపోవడం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టకపోవడం కూడా బీఆర్ఎస్‌కు ప్లస్‌గా మారుతుందని వారి అభిప్రాయం. దీనిపై అధిష్టానం పట్టించుకోవడంలేదన్నది.. అసంతృప్త వర్గం నేతల వాదన. బీజేపీలోని ఆ అసంతృప్త నేతలంతా తరచూ రహస్య సమావేశాలు నిర్వహించడం.. హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల రెండు, మూడు సార్లు సమావేశమైన నేతలు.. ఆదివారం నగర శివార్లలోని ఓ ఫామ్‌హౌస్‌లో మీటింగ్ పెట్టుకున్నారని సమాచారం. ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు జి.వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, విజయశాంతి,



మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జి.విజయరామారావుతోపాటు పలువురు నేతలు హాజరైనట్టు తెలుస్తోంది. త్వరలోనే వీరంతా ఢిల్లీ వెళ్లి అమిత్‌షాతోపాటు పార్టీ పెద్దలను కలిసి తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని భావిస్తున్నారట. జాతీయ నాయకత్వం అనుకూలంగా స్పందించకపోతే... తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారట. పార్టీ వీడేందుకు కూడా సిద్ధమే అన్న సంకేతాలను పార్టీ పెద్దలకు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. బీజేపీ అసంతృప్త నేతలంతా ఇప్పటికే కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీ అధిష్టానంతో చర్చించిన తర్వాత... వారి రియాక్షన్ ఎలా ఉంటుందో చూసుకుని... అవసరమైతే కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యేందుకు కూడా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్టు తెలుస్తోంది. అందుకే.. బీజేపీలోని కీలక నేతలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని.. రాబోయే కాలంలో కాంగ్రెస్‌లోకి చేరికలు పెరుగుతాయని టీపీసీసీ నేతలు పదే పదే ప్రకటిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ ఏం చేయబోతోంది...? అసంతృప్తులను బుజ్జగిస్తుందా? లేదా... పోతేపోని అని వదిలేస్తుందా..? అనేది ఉత్కంఠగా మారింది.

### రంగంలోకి ప్రధాని మోడీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పావులుకదుపుతోంది. దీనిలో భాగంగా వ్యూహాలకు పదును పెట్టిన బీజేపీ అధిష్టానం.. తెలంగాణ నేతలకు కీలక సూచనలు చేసింది. ఎన్నికలకు సమయం లేదని.. ఇక స్పీడును పెంచాలంటూ అధిష్టానం ఆదేశించింది. దీని ప్రకారమే భారతీయ జనతా పార్టీ నేతలు వరుస కార్యక్రమాలు నిర్వహిస్తూవస్తున్నారు. అంతేకాకుండా, అగ్ర నేతలు సైతం తెలంగాణ బాట పడుతూ ఎప్పటికప్పుడు కాషాయ పార్టీ నేతలను సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం హైదరాబాద్ లో పర్యటించారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న అమిత్ షా.. నేతలతో భేటీ అయి ఎన్నికల కార్యచరణపై చర్చించారు. అంతేకాకుండా.. అధిష్టానం సూచనలను తప్పక పాటించాలని.. ఐకమత్యంతో ముందుకెళ్లాలని.. ఇకపై అగ్రనేతలంతా ఎప్పటికప్పుడు తెలంగాణలో పర్యటిస్తారని కూడా హామీనిచ్చారు. అయితే, బీజేపీ వ్యూహంలో భాగంగా అగ్రనేతలంతా తెలంగాణకు క్యూకట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో.. ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం రంగంలోకి దిగుతున్నారు. అక్టోబరు 1న మహబూబ్‌నగర్ వేదికగా ప్రధాని మోడీ ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపడంతోపాటు.. ఎన్నికలకు సిద్ధమయ్యేలా పలు సూచనలు చేయనున్నారు. ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు సంబంధించి ఇప్పటికే టూర్ షెడ్యూల్ ఖరారు అయ్యింది. అక్టోబర్ 1న మధ్యాహ్నం 12.30 గంటలకు మహబూబ్‌నగర్ పట్టణ శివార్లలోని భూత్‌పూర్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించి అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. మోడీ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ భారీ జనసమీకరణకు ప్లాన్ చేస్తోంది. అయితే, ప్రధాని మోడీ సభ ఎన్నికలకు ముందు కీలకం కానుంది. ఓ వైపు సభతో పార్టీ కేడర్‌ను సమాయత్తం చేయడం.. మరోవైపు నేతలకు కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే టార్గెట్‌గా ప్రధాని మోడీ ప్రసంగం ఉండే అవకాశం కనిపిస్తోంది. ప్రధాని మోడీ సభ తర్వాత బీజేపీ కూడా అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్టానం వెల్లడించే ఛాన్స్ ఉంది. ప్రధాని మోడీతోపాటు.. బీజేపీ అగ్రనేతలు హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా త్వరలో జరిగే సమావేశాల్లో పాల్గొననున్నారు. మోడీ సభ అనంతరం 17 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో, 119 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పార్టీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తోంది. వాస్తవానికి మొదట సెప్టెంబర్ 28, 29 తేదీల్లోనే ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటిస్తారని అందరూ భావించారు. కానీ అది వచ్చేనెలకు ఖరారు చేశారు. చివరికి షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేస్తూ ఒకటవ తేదీన మహబూబ్‌నగర్ సభలో పాల్గొంటారని తెలిపారు. పాలమూరులో ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా రాష్ట్ర నాయకత్వం కార్యాచరణ సిద్ధం చేస్తూ.. కమిటీలను సిద్ధం చేస్తోంది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను మోడీ సభకు తరలించేలా ప్లాన్ రచిస్తున్నారు.

## మహీంద్రా అండ్ మహీంద్రా' చైర్మన్ పై చీటింగ్ కేసు

**జయభేరి, లక్నో సెప్టెంబర్ 26**

దేశీయ వాహన తయారీ సంస్థ 'మహీంద్రా అండ్ మహీంద్రా' చైర్మన్ ఆనంద్ మహీంద్రా పై ఉత్తరప్రదేశ్ కు చెందిన ఓ వ్యక్తి మహీంద్రాపై చీటింగ్ కేసు పెట్టాడు. అతడి ఫిర్యాదు మేరకు మహీంద్రాతో పాటు మరో 12 మందిపై కాన్పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే. యూపీకి చెందిన రాకేశ్ మిశ్రా 2022లో మహీంద్రా కంపెనీకి చెందిన స్కార్పియో ను తన కుమారుడు అపూర్వ్‌కు కొనిచ్చాడు. దాని విలువ అప్పుడు రూ. 17.39 లక్షలు. దీంతో 2022 జనవరి 14 వ తేదీన అపూర్వ తన స్నేహితులతో కలిసి కొత్తకారులో లక్నో నుంచి కాన్పూర్ బయలు దేరాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో కారు ప్రమాదానికి గురైంది. పొగమంచు కారణంగా డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అపూర్వ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ఈ ఘటన తర్వాత జనవరి 29వ తేదీన ఆ కారును మహీంద్రా సర్వీసింగ్ సెంటర్‌కు తీసుకువెళ్లి అందులో ఉన్న లోపాలను వారికి వివరించాడు. తన కుమారుడు సీట్ బెల్ట్ పెట్టుకున్నప్పటికీ ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కాలేదని.. అసలు ఆ కారులో ఎయిర్ బ్యాగ్స్ లేవని ఆరోపించాడు. కంపెనీ నిర్లక్ష్యం వల్లే తన కుమారుడు మరణించాడంటూ వారిపై మండిపడ్డారు. ఈ



మేరకు కంపెనీ తప్పుడు హామీలిచ్చి తనను మోసం చేసిందంటూ ఆనంద్ మహీంద్రా సహా ఆ సంస్థలో పనిచేస్తున్న మరో 12 మంది ఉద్యోగులపై రాజేశ్ మిశ్రా చీటింగ్ కేసు పెట్టాడు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కాలు పెట్టే నైతిక హక్కు మోడీకి లేదు

సర్కార్ విభజన హామీలను గాలికి వదిలేశారు.. ఇక, వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అడ్రస్ లేకుండా పోతుంది అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో దశాబ్ది వేడుకలు జరుపుకున్నాం.. కానీ వేడుకలు జరుగలేదని ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు చెప్పాడు అని మంత్రి కేటీఆర్ మండిపడ్డాడు. మోడీ పాలమూరు జిల్లాను ఎంచుకున్నారు.. ఆ జిల్లాలో కాలు పెట్టే నైతిక హక్కు ఆయన లేదు అని మంత్రి అన్నారు.
మహబూబ్ నగర్ జిల్లాకు ప్రధాని మోడీ ప్రభుత్వం ఏమి చేసింది?.. గోదావరి, కృష్ణ జలాల్లో వాట తేల్చాలని కోరారు.. ఇప్పటి వరకు అతి గతి లేదు.. ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇవ్వాలని ఎన్నో సార్లు అడిగాం.. కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు అంటూ మంత్రి కేటీఆర్ తెలిపారు. నీటి వాటాపై ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు గడ్డపై కాలు పెట్టేటప్పుడు స్పష్టత ఇవ్వాలి అని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కర్ణాటక, ఏపీలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు జాతీయ హోదా ఇచ్చింది.. భారతీయ జనతా పార్టీ కాదు మీది.. దగుల్బాజీ పార్టీ మీది.. బీజేపీ పార్టీ జాతీయ పార్టీ అయిన.. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నీతి ఆ పార్టీది.. కృష్ణా జలాలపై మా వాట ఎందుకు తేల్చారు మోడీ? చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సుప్రీం కోర్టులో కృష్ణా జలాల వాటా కోసం న్యాయ పోరాటం చేశామని ఆయన పేర్కొన్నారు. 575 టీఎంసీల వాటా తెలంగాణకు రావాలి.. మోడీ ఇప్పుడైన పాప పరిహారం చేసుకుండి.. పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఇవ్వండి.. వచ్చే ఎన్నికల్లో ఈ సారి కూడా 110 స్థానాల్లో బీజేపీకి డిపాజిట్లు పోతాయని కేటీఆర్ తెలిపారు. మనసుతో ఆలోచించి ఉంటే గవర్నర్ తమిళిసై నిర్ణయం ఇలా ఉండేది కాదు అని మంత్రి కేటీఆర్ అన్నారు. గవర్నర్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి.. మరి ఈ ఇద్దరు అన్ ఫిట్ అన్నారు.. మరి మీరు అన్ ఫిట్ ఆ.. లేక మోడీ అన్ ఫిట్.. ఆ అని కేటీఆర్ ప్రశ్నించారు. రాజకీయ పార్టీతో సంబంధం ఉంటే.. తప్పు ఏంటీ?.. గవర్నర్ తీరును ఖండిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు వస్తే.. కొంత మంది వస్తారు.. కొంత మంది పోతారు.. అది పెద్ద విషయం కాదు.. గవర్నర్ విషయంలో మాకు ఉన్న అన్ని ఆప్షన్ లు చూస్తామని కేటీఆర్ చెప్పారు. 10 ఏళ్ల నుంచి కృష్ణా జలాల్లో వాటా తేల్చడం లేదని.. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల్లో ఒక్కదానికి కూడా జాతీయ హోదా ఇవ్వడం లేదన్నారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చాకే పాలమూరు రావాలన్నారు. తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీ బీజేపీ .. ఓట్లు కావాలంటే ప్రధానికి మంచి పనులు చేసే సత్తా ఉండాలన్నారు. ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా.. ప్రజలు నమ్మరని అన్నారు. ఇద్దరిని ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేశాం.. ఒకరు ప్రొఫెసర్, మంచి వ్యక్తి అని ఆమోదిస్తారని అనుకున్నాం.. మరొకరు ట్రేడ్ యూనియన్‌లో సేవలు చేస్తున్న సత్య నారాయణ.. అయితే, మోదీ ఎజెండాగా తెలంగాణ గవర్నర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ అయ్యే ఒక్కరోజు ముందు కూడా తమిళిసై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా పని చేశారు. ఆమెను నియమించడం సర్కారియా కమిషన్ నిబంధనలకు విరుద్ధమన్నారు. గవర్నర్ వ్యవస్థ దేశంలో అవసరమా..? గవర్నర్ వ్యవస్థ బ్రిటిష్ కాలం నాటి వ్యవస్థ అంటూ ప్రశ్నించారు. గవర్నర్ వ్యస్థను తీసేస్తారా.. ప్రధాని హోదాని వైస్రాయ్ చేస్తారా.. రెండు జాతీయ పార్టీలు తెలంగాణపై పగబట్టాయి. మాస్టర్ ఆఫ్ అటెన్షన్ డైవర్షన్ అంటూ ఎద్దేవ చేశారు.

# తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ గాంధీ

**జయభేరి,**

భారత స్వాతంత్ర్య సంగ్రామ పోరాట నాయకుడు, తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, మలిదశ తెలంగాణ పోరాటయోధుడు, నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన వీరుడు, జన్మాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని, సామాజిక తెలంగాణ కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన మహనీయుడు, రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదిలేసిన గొప్ప త్యాగి, మూడు తరాల ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ... తెలంగాణ ఉద్యమానికి ఆది గురువు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన తెలంగాణ గాంధీ, బోళతనానికి నిలువుటద్దం కొండా లక్ష్మణ్ బాపూజీ. తన జీవితమంతా తెలంగాణ పక్షమే వహించారు. చివరి నిముషం వరకు తెలంగాణ కోసం పాటు పడ్డారు. ఇంటి పేరు కొండా కావడం వల్లనో ఏమో, ఆయనది కూడా కొండంత గొప్ప వ్యక్తిత్వం. తన ఆస్తి పాస్తులను, జీవితాన్ని మొదట్లో స్వతంత్ర ఉద్యమం కోసం, తరువాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల కోసం అవిరైనా.. ఏమాత్రం ఆలోచించకుండా మొక్కవోని ధైర్యంతో ఉద్యమాన్ని కొనసాగించిన మహానేత. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన వీరుడు బాపూజీ. నిజాం పాలనను అంతం చేయడానికి అప్పుడు జరిగిన అరాచకాలపై తిరుగుబాటుకు వ్యూహరచన చేసింది బాపూజీనే. నిజాంను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి ఆయనే. బాపూజీ పోరాటాల చాప్టర్లు ఐదు రకాలుగా విడదీసుకోవాలి. నిజాంమీద పోరాటం మొదటిది. భారత స్వతంత్ర ఉద్యమం రెండోది. ముల్కీ ఉద్యమం మూడోది. 1969 తెలంగాణ పోరాటం



నాలుగోది. తాజాగా జరిగిన తెలంగాణ ఉద్యమం ఐదోది. భారత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సమస్యలపైనా ఆయన దృష్టి పెట్టారు. ఆ సమయంలో దక్కన్ ప్రాంతంలో ప్రజలు పడుతున్న బాధలను చూసి చలించిపోయారు. బాధలనుండి విముక్తి దొరకాలంటే, ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారు. తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతీ సారి ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించారు. పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా కూడ అనుక్షణం ప్రజలవైపే నిలబడ్డారు బాపూజీ. తన ప్రాణాల మీదకు వచ్చినా సరే, నమ్ముకున్న బాటను వీడిచి పెట్టలేదు. అందుకే, బాపూజీ మూడుతరాలవారికి తెలంగాణ ఉద్యమ వారధిలా నిలిచారు. అలనాటి నిజాం సంస్థానంలోని వాంకిడిలో 1915లో సెప్టెంబర్ 27న జన్మించారు బాపూజీ. తొంభై ఏడో ఏట ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ఈ లోకంలో ఉన్న 97 ఏళ్ళూ కూడా అనుక్షణం పోరాడుతూనే ఉన్నారు. 1952 ప్రాంతాల్లో ముల్కీ ఉద్యమంలో మొదలైంది తెలంగాణ కోసం పోరాటం. 1969లో...అంటే, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్నప్పుడు ఉద్యమం పదును పెంచడానికి మంత్రి పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ కోసం తొలి రాజీనామా చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ.. ఆ సమయంలో తెలంగాణలోనే తన రాజకీయాల్లోకి ప్రవేశిస్తానని చెప్పి.. అప్పటి నుంచి రాజకీయాలను నుంచి తప్పుకుని తెలంగాణ ఉద్యమాన్ని నడపడంలో యువతకు స్ఫూర్తిని కల్పించారు. ఇటీవలి తెలంగాణ ఉద్యమంలోనూ ఆయనది కీలక పాత్ర. 97 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారు బాపూజీ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ట సాధనే తన ధ్యేయమని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి చివరి నిముషం వరకూ చిత్తశుద్ధితో ఉద్యమించారు. గాంధీజీ మాదిరిగా శాంతి పద్ధతుల్లో పోరాడడం వల్లనే తెలంగాణ బాపూజీ అయ్యారు. 1952లో అసిఫాబాద్ నుంచి గెలిచి చట్ట సభలో అడుగు పెట్టారు బాపూజీ. చట్టసభలను ప్రజా సమస్యలకు వేదికలను చేశారు. అసెంబ్లీకి డిప్యూటీ స్పీకరయ్యారు. మంత్రివర్యులుగానూ బాధ్యతలు చేపట్టారు. అన్నింట్లోనూ ఆయన ముద్ర స్పష్టంగా కనిపించేది. చేయాలనుకున్నది ధీమాగా, హుందాగా చేసేసేవారు. ముఖ్యమంత్రి పదవి రెండుసార్లు ఆయనను వరించబోయింది. కానీ, చివరి క్షణాల్లో వేరేవాళ్ళు ఎగరేసుకుపోయారు. వెనకబడితన తరగతులకు చెందిన వ్యక్తి కావడంవల్లనే ముఖ్యమంత్రి కాలేకపోయారని బాపూజీ శిష్యులంటారు. తన ఆస్తులను, జీవితాన్ని జనం కోసం ధారపోసిన ఈ నాయకుణ్ణి మన ప్రభుత్వాలు నిలువునా మోసం చేశాయి. ఆయన ఆస్తుల్లో జలద్రుశ్యం ఒకటి. హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన నిర్మించుకున్న జలదృశ్యం ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి కేంద్రం అయింది. తెలంగాణ రాష్ట్ట సమితి పార్టీ పుట్టింది అక్కడే. అలాంటి మహానేత పరమపదించిన సమయంలో ఢిల్లీలో వున్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కనీసం బాపూజీ కడసారి చూపుకోసమే.. అంతక్రియల సమయానికి కూడా హాజరుకాకపోవడంతో ఆయన శిష్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన సేవలను గుర్తించి సవినయంగా స్మరించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉంది. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి అధికారికంగా చేయడం నిజంగా హర్షణీయం.



**- ఆలేటి రమేశ్**

9948798982.

jayabheridaily.com
ప్రభాత
# జయభేరి


# పోరాట స్ఫూర్తిని చాటిన నిప్పుకణిక

**జయభేరి, మేడిపల్లి :**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి... తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమరవీరుల స్తూపం వద్ద వారి చిత్రపటానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల చైతన్యమూర్తి చాకలి ఐలమ్మ ఆశయాల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని తెలియజేసుకుంటూ ఆ ధైర్యశాలి జయంతి సందర్భంగా జోహార్లంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల సాయులు, జావీద్ ఖాన్, ఎల్లయ్య, బాల నర్సింహా, పద్మ, రమేష్, రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు.







బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ వినాయక నగర్ కాలనీ స్ట్రీట్ నంబర్ అయిదులో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో పదకొండు సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు చేస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా త్రిశూల్ యూత్ ఆహ్వానం మేరకు అయిదో వార్డు కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకొని యువకులకు మార్గ దర్శాలు చేశారు.

**- జయభేరి, మేడిపల్లి**



## చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించిన మంత్రి

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో గల గ్రంధాలయం వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి, మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తూ సబ్బండ వర్గాల త్యాగాలను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు పంజగారి ఆంజనేయులు రజక,మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ, తుడుం గణేష్,పెంజర్ల స్వామి యాదవ్, రామన్న మణికంఠ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి,మేడ్చల్ మండల యంపి పి వీర్లపల్లి రజిత రాజ మల్లారెడ్డి,మేడ్చల్ మండల జెడ్పీటీసీ అమ్మగారి శైలజా విజయానంద రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,మేడ్చల్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చీర్ల దయానంద్ యాదవ్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉదండపురం సత్యనారాయణ,పానుగంటి రవీందర్,దుబ్బ రామస్వామి ముదిరాజ్,మోనార్క్ రజక సంఘం నాయకులు పంజగారి మల్లేష్,మామిండ్ల సత్యనారాయణ,మల్లికార్జున్,వేణు,నర్సింగ్ రావు,పాండు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మిడ్డే మీల్స్ కార్మికుల నిరవధిక సమ్మె

**జయభేరి, ఘట్ కేసర్ :**

పెంచిన వేతనాలు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలనే ఇతర ముఖ్యమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబిత పేర్కొన్నారు. మంగళవారం ఘట్ కేసర్ మండల కేంద్ర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాపి రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. మండలంలోని 20 పాఠశాలలల్లో సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి సబిత మాట్లాడుతూ... జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్ చెల్లించాలన్నారు. అనేక అప్పులు చేసి విద్యార్థులకు వంట సరుకులు తీసుకొచ్చి వండిపెట్టినప్పటికీ ప్రభుత్వం గత కొన్ని నెలలుగా వేతనాలు పెండింగ్ ఉంచడం శోచనీయమన్నారు. దీంతో అప్పులపాలై కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించి గత కొన్ని సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం వండుతున్న కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ వేధింపులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టాలన్నారు. సమ్మెకు అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆమె కోరారు. తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ సిఐటియు ఘట్కేసర్ మండల కమిటీ అధ్యక్షురాలు ఎం పుష్ప, కార్యదర్శి శీను, ఉపాధ్యక్షురాలు సునీత, సహాయ కార్యదర్శి పి పద్మ, శివరాణి, డి అనసూర్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





## డాక్టర్ మునిజా కృషి విద్యార్థులకు ఎంతో మేలు

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్రంలో రోజ రోజుకు విస్తరిస్తున్న ఫార్మసి రంగంలో వినూత్న ప్రయోజనాలు పెంపొందించడానికి రుపొందించిన జీ ప్యాట్ మార్గదర్శన్ ఎంతగానో దోహదపడుతుందని బీఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. బోడుప్పల్ నివాసి డాక్టర్ మునిజా ఫార్మసి విద్యార్థులు పోటి పరీక్షలలో సులువుగా అర్దం చేసుకునే విధంగా రుపొందించిన జీ ప్యాట్ మార్గదర్శన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ... సామాన్య కుటుంబంలో పుట్టి పెరిగిన డాక్టర్ మునిజా అనేక ఆటంకాలను అధిగమించి ఫార్మసిలో పరిశోధన పూర్తి చేసి భవిష్యత్తు తరాల విద్యార్థులకు ఉపయోగపడేలా జీప్యాట్ మార్గదర్శన్ ను రుపొందించడం అభినందనీయమని అన్నారు. మునిజా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన ఆవిష్కరణలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, రాసాల మహేష్ యాదవ్, నర్సింగ్ సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. ఐక్యతకు దోహదపడతాయి

**జయభేరి, మేడిపల్లి :**

ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీవాసుల్లో ఐక్యతకు దోహదపడతాయని డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మల్కాజిగిరి అడిషనల్ డి సి పి ఎన్ వెంకట రమణ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ డివిజన్ పరిధిలోని క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి మండపానికి డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మల్కాజిగిరి అడిషనల్ డి సి పి ఎన్ వెంకట రమణ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్డ్ రాజు మంజుల దంపతులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కమిటీ నిర్వాహకులు అతిధులను శాలువాతో సత్కరించారు. అనంతరం నరిగె రమేష్, సహకారంతో పి ఆర్ డాన్స్ అకాడమీ చిన్నారులు వారి నృత్యాలతో క్రాంతి కాలనీ ప్రజలను అలరించారు. సంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన చిన్నారులకు అక్కడికి విచ్చేసిన అతిధులతో బహుమతులు ప్రదానం చేశారు. పి ఆర్ డాన్స్ అకాడమీ నిర్వాహకుడు రమేష్ మాట్లాడుతూ... కాలనీ లో మాకు ఈ అవకాశమిచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో మా పి ఆర్ డాన్స్ అకాడమీ మరింత ముందుకెల్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు బుల్లెట్ రమేష్, వి. లక్ష్మన్ నాయక్, అశోక్ రెడ్డి, యుగంధర్, ఈదుల రాజు గౌడ్, గోల్డ్ రాజు, శ్రీరామ్ నాయక్, శ్రీను నాయక్, రమణ రావు, వెంకట్ రెడ్డి, జానీ, కె. రాజి రెడ్డి, కాకినాడ రాజు, ఇప్పకాయల రాము, చంద్రా రెడ్డి లు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్ లీడర్లు గృహలక్ష్మి చెక్కులు ఇష్టానుసారంగా పంపిణీ

**జయభేరి, ఘట్ కేసర్ :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు గృహలక్ష్మి చెక్కులను ఇష్టానుసారంగా పంపిణీ చేస్తున్నందుకు గ్రామ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన వారికి ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నందుకు మేము ఎక్కడ ప్రశ్నిస్తామో అని ఆహ్వానం అందలేదని... బిఆర్ఎస్ పార్టీ, మంత్రి మల్లా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇంట్లో నుండి కానీ గృహలక్ష్మి పథకం రావడంలేదని ప్రజల డబ్బు ప్రజల కోసమే వస్తుందని ఈ పథకం కి ప్రోటోకాల్ పాటించడం లేదన్న దానికి నిదర్శనం గవర్నమెంట్ ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. పార్టీ మారినంత మాత్రాన సర్పంచ్ కాకుండా పోదన, బిజెపి సర్పంచ్ అయినందుకు నాకు ఆహ్వానం అందలేదని ఎమ్మార్వో కు కాల్ చేసినా కానీ స్పందించలేదని సర్పంచులు గత నాలుగున్నర సంవత్సరాల నుంచి గవర్నమెంట్ నుండి నిధులు రాకుండా అప్పులు చేసి మరి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గ్రామానికి కాపలా కాస్తున్నామని ఆహ్వానం అందకపోవడాన్ని అధికారులు తెలియజేయాలని, అధికారులు బిఆర్ఎస్ నాయకులు మంత్రి అండ దండలతోనే ఇవన్నీ చేస్తున్నారని, ప్రభుత్వం దొంగ చాటున పనిచేస్తూ సొంత కార్యకర్తలకే అందజేస్తున్నారని దీనిపై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని, అర్హులైన ప్రజలకు అందే వరకు పోరాటం చేస్తామని మీడియా ద్వారా తెలియజేశారు.

## చెట్లు నాటడం ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలి

**జయభేరి, ఘట్ కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్సి నగర్ రెండో వార్డు సీటు గ్రౌండ్ లో డిసిపి బ్యాంకు ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి గారు కమిష్నర్ సబేర్ ఆలి, సిఐ మహేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్మ గోని రమాదేవి మైపాల్ గౌడ్, కౌన్సిలర్స్ బండారి ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ. కమిష్నర్ మాట్లాడుతూ... చెట్ల నాటడం ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలి ప్రతి ఒక్కరు అని, కరోనా నేపథ్యంలో ఆక్సిజన్ ను కొనుక్కోవాల్సి వచ్చింది అని చెప్పారు. ఆక్సిజన్ అందక ఎందరో ప్రాణాలు పొడగొట్టుకున్నారని, ఇప్పటికైనా చెట్లను నరకకుండా ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంలో ముందుండాలని కోరినారు. పుట్టినరోజు, పెండ్లి రోజు ఇలాంటి సందర్భాలలో చెట్లను నాటడం మర్చిపోవద్దు అని చెప్పారు. వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి మాట్లాడుతూ... C2 పార్కులో చెట్లు పెట్టుకోవడానికి మంచి స్థలము ఉంది అని ఇక్కడ ప్రతి ఒక్కరు కూడా చెట్లను పెంచడంలో భాగస్వాములు కావాలని కోరినారు. కెసిఆర్ ప్రతిష్టత్మకంగా తీసుకున్నా నిర్ణయము, కొట్ల చెట్లను పెట్టడం వల్ల బావితరాల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి, ప్రతి ఒక్కరూ ఇంటికొక కెమెరా కూడా పెట్టుకోవాలి అప్పుడు మనకు భద్రతను కూడా పెంచుకున్న వాళ్ళం అవుతామని, ఎవరు ఎలాంటి దొంగతనాలకు గురికాకుండా మనం చూసుకోగలుగుతామని చెప్పారు. చెట్లను నాటడంలో ముందుండాలి, కెమెరాలు పెట్టుకొవడము లో మనం మనము ముందు ఉండాలి అని కోరారు. కెమెరాలను పెట్టిస్తున్నందుకు కమిష్నర్, పాలకవర్గము సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మాట్లాడుతూ... చెట్లను పెంచుకోవడం వలన మనకు వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. స్వచ్ఛమైన గాలి ని పొంధుతాము. ఆరోగ్యంగా జీవించగలుగుతాము. సీటు గ్రౌండ్లో హరిత ప్రోగ్రాంను విచ్చేసిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో డిసిపి బ్యాంక్ మేనేజర్ సందీప్, DCB బ్యాంక్ స్టాఫ్ పల్లె విజయ్, బిఆర్ఎస్ పార్టీ యదగిరిరావు, మాజి వార్డ్ మెంబర్ విమల, సల్ల శివ, పందిరి శశికల, యాదయ్య, సూర్యకాంత, సి ఆర్కే రాజు, కృష్ణ, గౌరయ్య, సోమయ్య, పండిత్, శరత్ చంద్ర, సుందర్రావు, పురుషోత్తం నాయక్, రామాచారి, నారాయణరెడ్డి, సోమయ్య, యాదగిరి, టీచర్ శేఖర్, శంభు సునీత, హేమలత, కన్యాకుమారి, జ్యోతి, విద్యా, భాగ్య, బాలమణి, కైరున్, ఇంద్ర, పుష్ప, రమాదేవి, చిట్టినాయక్, స్వర్ణలత, మంజుల, లక్ష్మి, గీత, లక్ష్మీ, సంతోషి, విజయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



▶▶ మొదటిపేజీ తరువాయి

## అన్నింటికీ ఆధార్ సరికాదు

మూడీస్. ఈ 12 అంకెల బయోమెట్రిక్ టెక్నాలజీ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందంటూ హెచ్చరించింది మరి. నిజానికి దాదాపు ఏడాదిన్నర క్రితం భారతీయ అత్యున్నత ఆడిటర్.. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సైతం ఆధార్ లోపాలను ఎత్తిచూపడం గమనార్హం. డాటా నిర్వహణ లోపభూయిష్టంగా ఉందంటూ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) పనితీరుపట్ల తీవ్ర అసంతృప్తినే వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఈ సమాచారంలో తప్పుల వల్ల అర్హులు ప్రభుత్వ రాయితీలను, ఇతరత్రా చేయూతల్ని అందుకోలేకపోతున్నారని చెప్పింది. భారత్‌లో ఇప్పటికీ కేవలం ప్రభుత్వ సబ్సిడీలపైనే ఆధారపడి జీవిస్తున్నవారు ఉన్నారని గుర్తుచేసిన మూడీస్.. అలాంటి వారందరికీ ఆధార్ వ్యవస్థలోని లోపాలు ఇబ్బందికరంగా మారాయన్నది. రోజువారీ శ్రామికులు సైతం ఆధార్‌తో నష్టపోతున్నారన్నది. మొత్తంగా ఉష్ణ, తేమతో కూడిన భారతీయ వాతావరణానికి ఆధార్ ప్రామాణిక సేవలు, విధానాలు సరిపోవని కుండ బద్దలు కొట్టింది.




తెలంగాణ భవన్ లో జరిగిన కేటీఆర్ ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



## 'జవాన్' మూవీ హార్డ్ వర్క్‌పై ప్రశంసలు

'ది జర్నీ ఆఫ్ సింగ్ షాట్'.. జవాన్ సినిమా కోసం చిత్రీకరించిన ఈ హై యాక్షన్ సన్నివేశాన్ని చూసినప్పుడు హృదయం మనకు తెలియకుండానే సదరు యాక్షన్ సన్నివేశంపై లగ్నమవుతుంది. వెండితెరపై అలాంటి అద్భుతమైన, వావ్ అనిపించే యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరించేటప్పుడు ఆశ్చర్యపోకతప్పదు. అలాంటి ఎన్నో అద్భుతమైన సన్నివేశాలు జవాన్ సినిమాలో ఉన్నాయి. ప్రేక్షకులు మెచ్చే ఇలాంటి మెస్మరైజింగ్ సన్నివేశాలను చిత్రీకరించటానికి కారణం హాలీవుడ్ యాక్షన్ మాస్టర్ స్పైరో రజటోస్. గతంలో ఆయన ది ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా, టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టల్స్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు యాక్షన్ సన్నివేశాలను కంపోజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'జవాన్' మేకర్స్ అసలు చిత్రీకరణ ఏం జరిగిందనే విషయాలకు సంబంధించిన వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించటం స్పెషలిస్ట్ అయిన స్పైరో రజటోస్ కచ్చితమైన ప్రణాలిక, అంకిత భావంతో ఆయన ఈ యాక్షన్ సన్నివేశాలను రూపొందించారు. మరీ ముఖ్యంగా సింగిల్ షాట్‌లో మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. జవాన్ మేకింగ్‌లో స్పైరో రజటోస్ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో గొప్పగా చిత్రీకరించటానికి ఆయన చేసిన కృషి ఫలితమిదేనని చెప్పొచ్చు. జవాన్ అనేది కేవలం సినిమా మాత్రమే కాదు. ఓ ఎమోషనల్ మూమెంట్ అనే చెప్పాలి. సినిమాను చూస్తున్నప్పుడు రోమాలు నిక్కబొడుచుకుంటాయి. సీట్ ఎడ్జ్‌లో కూర్చుని జవాన్ సినిమాను ఎంజాయ్ చేస్తారు. నటీనటులు చక్కటి నటనతో ఆకట్టుకున్నారు. దానికి తోడు సాంకేతిక నిపుణుల పనితీరు మరింత బాగా కుదరటంతో జవాన్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మించారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజైంది.



## మంగళవారం పాన్ ఇండియా రిలీజ్

'ఆర్ఎక్స్ 100', 'మహా సముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం నిర్మిస్తున్నారు. పాయల్ రాజ్‌పుత్ ఓ ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రాన్ని నవంబర్ 17న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నట్లు దర్శక, నిర్మాతలు ప్రకటించారు.చిత్ర దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ ''గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ 'మంగళవారం'. సినిమాలో ఉన్న ప్రతి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. ఎవరు మంచి? ఎవరు చెడు? అనేది కనిపెట్టలేని విధంగా కథనం ముందుకు వెళుతుంది. క్యారెక్టర్స్ మీద బేస్ చేసుకుని తీసిన సినిమా. పాయల్ రాజ్‌పుత్ క్యారెక్టర్ చూస్తే షాక్ అవుతారు. థియేటర్లలో ప్రేక్షకులకు డిఫరెంట్ థ్రిల్ అందించే సినిమా ఇది. నవంబర్ 17న థియేటర్లలో 'మంగళవారం' విడుదల అవుతుంది'' అని అన్నారు. నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎం మాట్లాడుతూ ''అజయ్ భూపతి 'ఆర్ఎక్స్ 100'లో తెలుగులో కొత్త ట్రెండ్ సెట్ చేశారు. ఇప్పుడు 'మంగళవారం'తో కూడా సరికొత్త ట్రెండ్ సెట్ చేస్తారు. ఇదొక డిఫరెంట్ అటెంప్ట్. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ మీద ఎవరూ ట్రై చేయని విధంగా ఆయన సినిమా తీశారు. నవంబర్ 17న థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకులు కూడా ఆ మాటే చెబుతారు. 99 రోజులు షూటింగ్ చేశాం. అందులో 51 రోజులు రాత్రివేళల్లో చిత్రీకరణ చేశాం. మేం ఉన్నత సాంకేతిక విలువలతో నిర్మించాం. హేమాహేమీలైన సాంకేతిక నిపుణులు సినిమాకు పని చేస్తున్నారు. 'కాంతార'తో పాపులరైన అజనీష్ లోక్‌నాథ్ ఎక్స్‌ట్రాడినరీ మ్యూజిక్ ఇస్తున్నారు. 'విక్రమ్ వేద', 'కాంతార', 'విక్రాంత్ రోణ', 'సలార్' తదితర చిత్రాలకు పని చేసిన, 'రంగస్థలం'తో నేషనల్ అవార్డు అందుకున్న ఎంఆర్ రాజా కృష్ణన్ మా 'మంగళవారం' చిత్రానికి సౌండ్ డిజైనర్ గా పని చేస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాం. త్వరలో ట్రైలర్ విడుదల తేదీ వెల్లడిస్తాం'' అని అన్నారు. 'మంగళవారం' చిత్రానికి అజయ్ భూపతి 'A' క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎంతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తోంది. పాయల్ రాజ్‌పుత్, శ్రీ తేజ్, చైతన్య కృష్ణ, అజయ్ ఘోష్, లక్ష్మణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : దాశరథి శివేంద్ర, మ్యూజిక్ : 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్‌నాథ్,



## రైతు నేపథ్య కథ

సమరసింహారెడ్డి స్వీయ రచనతో హీరోగా నటిస్తున్న చిత్రం 'మగపులి'. 'ఫార్మర్ ఈజ్ ద ఫస్ట్ సిటిజన్ ఆఫ్ వరల్డ్' అనేది ఉపశీర్షిక. అక్సాఖాన్ కథానాయిక. తెలుగు శ్రీను దర్శకుడు. నారాయణస్వామి నిర్మాత. ఈ చిత్రం సోమవారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి నటుడు సుమన్ క్లాప్ ఇవ్వగా, రైతు టి.రంగడు కెమెరా స్విచాన్ చేశారు. సినిమా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. నిరుద్యోగులు, రైతులు, డ్రైవర్లు, రాజకీయనాయకులు వీరి నేపథ్యంలో సినిమా ఉంటుందని దర్శకుడు చెప్పాడు. అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు హీరోహీరోయిన్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: భానుప్రసాద్.జె, కెమెరా: శివారెడ్డి ఎస్వీ.




## ప్రేక్షకులు అభిమానం అందుకున్న అష్టదిగ్బంధనం

ఎం.కె.ఎ.కె.ఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పి.ఆర్. దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం 'అష్టదిగ్బంధనం'. సూర్య, విషిక జంటగా నటించిన ఈ చిత్రం ఈనెల 22న తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 150కి పైగా థియేటర్స్‌లో విడుదలై మంచి టాక్‌తో విజయవంతంగా ప్రదర్శితమౌతోంది. ఈ సందర్భంగా సోమవారం చిత్ర యూనిట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించింది. ఈ వేదికపై చిత్ర నటీనటులు, టెక్నీషియన్స్‌కు నిర్మాత మనోజ్‌కుమార్ అగర్వాల్, సురేష్‌కొండేటిల చేతుల మీదుగా జ్ఞాపికలను బహూకరించారు.

నిర్మాత మనోజ్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ... ఈనెల 22న విడుదలైన మా 'అష్టదిగ్బంధనం' అన్ని సెంటర్స్‌లోనూ మంచి కలెక్షన్స్ రాబడుతోంది. ప్రేక్షకులు తమ అభిమానంతో మమ్మల్ని అష్టదిగ్బంధనం చేస్తున్నారు. దర్శకుడు బాబా పి.ఆర్.గారు కథను నేరేట్ చేసిన విధానంతోనే నాకు సినిమా ఖచ్చితంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది అనే నమ్మకం కలిగింది. తాను చెప్పినదానికన్నా ఎంతో బాగా తెరకెక్కించడంతో ఈ సక్సెస్‌కు కారణమైంది. సురేష్ కొండేటి గారు ప్రమోషన్ బాధ్యతలు తీసుకున్న తర్వాతే మా సినిమాకు మంచి బజ్ వచ్చింది. అలాగే గీతాఆర్ట్స్‌వారు మా సినిమాను విడుదల చేయడం ఇంత పెద్ద ఎత్తున మాకు థియేటర్స్ దొరకడం ఆయన సహకారం వల్లనే సాధ్యం అయ్యింది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే మా చిత్రం కోసం ప్రాణంపెట్టి పనిచేసిన యూనిట్‌కు అంకితం చేస్తున్నా అన్నారు.

దర్శకుడు బాబా పి.ఆర్. మాట్లాడుతూ... ముందు నుంచీ మా సినిమా విజయంపట్ల నాకు నమ్మకం ఉంది. ఈ రోజు మా నమ్మకం నిజమైనందుకు సంతోషంగా ఉంది. మా సినిమాకు కోట్ల రూపాయల కలెక్షన్‌లు వస్తున్నందుకు కాదు.. అటు ప్రేక్షకుల నుంచి, ఇటు చిత్ర పరిశ్రమ నుంచి వస్తున్న అభినందనలను సెలబ్రేట్ చేసుకోవాలనే ఈ సక్సెస్ మీట్‌ను నిర్వహిస్తున్నాం. ఈ సక్సెస్ యూనిట్‌లోని ప్రతి ఒక్కరిదీ. ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ తమ స్వంత చిత్రంగా భావించి పనిచేశారు. మంచి కథ, కథనం, సంగీతం, ఛాయాగ్రహణం, సూటబుల్ ఆర్టిస్ట్‌లు సెట్ అవ్వడం నా అదృష్టం. అలాగే మా నిర్మాత మనోజ్‌కుమార్ గారు కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. ప్రతి విషయంలోనూ మమ్మల్ని గో ఎహెడ్ అంటూ ప్రోత్సహించారు. ఇందుకు ఆయనకు నా కృతజ్ఞతలు. వీటితోపాటు తన పి.ఆర్ స్కిల్‌తో చిన్న సినిమాను పెద్ద విజయం వైపు నడిపించారు సురేష్ కొండేటి. మా సినిమా వరకూ ఆయన మాకో దిల్‌రాజు, సురేష్‌బాబు. మా సినిమా ప్రమోషన్ విషయంలో సురేష్‌కొండేటి గారే సెంటర్ పాయింట్. ఈ వేదిక మీద షీల్డ్ అందుకున్న దాదాపు అందరూ 20`30 సంవత్సరాలుగా పరిశ్రమలో ఉన్నప్పటికీ ఇదే తమ తొలి షీల్డ్ అని చెప్పడం చూస్తేనే అర్థం అవుతుంది ఈ విజయం ఎంత మంది జీవితాశయాలను నెరవేర్చిందో అన్నారు.

హీరో సూర్య మాట్లాడుతూ... ప్రీ రిలీజ్ ఈవెంట్ రోజునే నేను చెప్పాను ఖచ్చితంగా సక్సెస్ కొట్టి తీరతాం అని. అది ఈరోజు ఈ సక్సెస్‌మీట్ రూపంలో మనకు కనపడుతోంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు బాబా పి.ఆర్ గారికి, నిర్మాత మనోజ్‌కుమార్ గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. చిన్న సినిమాలు విజయవంతం అయితే ఎంతో మంది ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్స్‌కు లైఫ్ వస్తుంది. అందుకే ప్రేక్షకుల్ని కోరుకునేది ఒక్కటే మా 'అష్టదిగ్బంధనం' సినిమాను థియేటర్‌కు వెళ్లి చూడండి.. మమ్మల్ని ఆశీర్వదించండి అన్నారు.

హీరోయిన్ విషిక మాట్లాడుతూ... నేను కూడా తొలిసారిగా షీల్డ్ అందుకున్న వేదిక ఇది. ఈ విజయం దర్శక, నిర్మాతలదే. వారు సినిమా కోసం పడిన తపన, కష్టం ఇలా సక్సెస్ రూపంగా మన ముందుకు వచ్చింది. ఇలాంటి ఒక హిట్ చిత్రం నా ఖాతాలో పడటానికి కారణమైన దర్శక, నిర్మాతలకు, తోటి ఆర్టిస్టస్, టెక్నీషియన్స్‌కు నా కృతజ్ఞతలు అన్నారు. ఈ సందర్భంగా జ్ఞాపికలు అందుకున్న చిత్రానికి సంబంధించిన ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్స్ తమకు సక్సెస్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ చిత్రానికి డీఓపీ: బాబు కొల్లాబత్తుల, ఎడిటర్: సత్య గిడుతూరి, ఫైట్స్: రామ్‌కృష్ణ, బాబా పి.ఆర్, శంకర్ ఉయ్యాల, లిరిక్స్ : పూర్ణాచారి, బాబా పి.ఆర్., ఆర్ట్ డైరెక్షన్ : వెంకట్ ఆరె, డాన్స్: అనీష్, మోయిన్, సంగీతం: జాక్సన్ విజయన్, నిర్మాత:మనోజ్‌కుమార్ అగర్వాల్, రచన, దర్శకత్వం: బాబా పి.ఆర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com